# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 208 | హైదరాబాద్ | సోమవారం | 11- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## సుప్రీంకోర్టు సీజేఐగా నేడే సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం..!



**ఢిల్లీ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేస్తారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం ఆదివారంతో ముగుస్తున్నది. ఆయన స్థానంలో సుప్రీంకోర్టు సీజేఐగా ఎంపికైన జస్టిస్ సంజీవ్ ఖన్నా 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్నారు. 2025 మే రెండో వారం వరకూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా వ్యవహరిస్తారు. ఖన్నా కుటుంబ సభ్యుల నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన సంజీవ్ ఖన్నా మూడో వ్యక్తి. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పని చేసిన దేవీరాజ్ ఖన్నా కొడుకే సంజీవ్ ఖన్నా. సుప్రీంకోర్టు జస్టిస్ హెచ్ఆర్ ఖన్నాకు సమీప బంధువు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పలు చారిత్రక తీర్పులు ఇచ్చిన వారిలో ఒకరు. ఈవీఎంల పవిత్రతతోపాటు ఎన్నికల బాండ్ల రద్దు, 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చారు.1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయ విద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్ మిగతా 2లో...

# సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి ఎమోషనల్..

## - వారికి మాస్ వార్నింగ్

**మహబూబ్ నగర్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

తరాలుగా నిర్లక్ష్యానికి గురై.. వలసల జిల్లాగా ఉన్న పాలమూరును అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం దొరికింది.. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కాళ్లలో కట్టెలు పెట్టేందుకు కొంతమంది కుట్రలు చేస్తున్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర హీనులుగా మిగులుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామం సమీపంలో ఉన్న కురుమూర్తి స్వామిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, అన్నం శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి,



జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తదితరులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి, ఇతర రోడ్డు నిర్మాణాలకు, సెంట్రల్ లైటింగ్, డ్రాయింగ్స్, పార్కింగ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. 2009 లో వలస వచ్చిన కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు గెలిపించినందుకే తెలంగాణ ఉద్యమం చేశారు. రెండుసార్లు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. కానీ ఈ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదు.. పరిశ్రమలు రాలేదు. ఈ కారణంగా ఉమ్మడి పాలమూరు జిల్లా వలసలు ఆగలేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ముఖ్యమంత్రిగా ఉండి మీ ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నారు. మిగతా 2లో...

## ప్రజా విజయోత్సవాలు కాదు.. ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి..

### - కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ సెటైర్లు



**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపైనా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బండి సంజయ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు.ఆరు గ్యారంటీలు అమలు చేశారని విజయోత్సవాలు చేసుకుంటున్నారా నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఇచ్చారని విజయోత్సవాలు చేసుకుంటారా వృద్దులకు రూ.4 వేల ఆసరా పెన్షన్ ఇచ్చారని చేసుకుంటారా? పేదలకు ఇండ్లు ఇచ్చారని చేసుకుంటారా దేనికోసం విజయోత్సవాలు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు. అవన్నీ ఇచ్చాక ఉత్సవాలు చేసుకోవాలని హితవు పలికారు. ఇప్పుడు మీరు చేసుకోవాల్సింది విజయోత్సవాలు కాదు నమ్మించి ప్రజలను మోసం చేసిందుకు 'ప్రజా వంచన' ఉత్సవాలు చేసుకోండని ధ్వజమెత్తారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మిగతా 2లో...

## ప్రజలను ఎలా విభజించాలని కేంద్ర పాలకులు ఆలోచిస్తున్నారు : కేరళ సీఎం



**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. చెలక్కరలో ఉప ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలను ఎలా విభజించాలని కేంద్ర పాలకులు ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని, హెూంమంత్రి వర్గీయులు ప్రచారం చేస్తూ ప్రజలను రెండుగా మిగతా 2లో..

## జహీరాబాద్ హైవేపై భారీ అగ్నిప్రమాదం..

### - ఎనిమిది కార్లు దగ్ధం



**సంగారెడ్డి నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని హైవేపై భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్లు తరలిస్తున్న కంటైనర్‌లో ఒక్కసారిగా మిగతా 2లో...

# అది తిమ్మిని బమ్మిని చేసి అధికారంలోకి వచ్చినట్లు కాదు..


## - రేవంత్‌కు హరీశ్‌రావు చురకలు

**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో వరి పంటకు మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొంటున్నట్లు మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి గప్పాలు కొట్టారని విమర్శించారు. ధాన్యం సకాలంలో కొనడం, మద్దతు ధరకు 500 మిగతా 2లో..



# మ్యానిఫెస్టో విడుదల చేసిన బీజేపీ..



## - కీలకాంశాలు ఇవే..!

**మహారాష్ట్ర నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో 10 రోజుల సమయం మాత్రమే ఉన్నది. ఈ నేపథ్యంలో బీజేపీ తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 'సంకల్ప్ పత్ర' పేరుతో దీనిని విడుదల చేసి మాట్లాడారు. అ మ్యానిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని అన్నారు. యువకులు, పేదలు, రైతులు, మహిళల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు రూపొందించామని చెప్పారు. నైపుణ్య గణన, స్టార్టప్‌ల అభివృద్ధి కోసం మిగతా 2లో..

## కేసీఆర్ పగటి కలలు కంటున్నారు..

### - అద్దంకి దయాకర్ విసుర్లు



**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ స్పందించారు. నాలుగు నెలల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి వచ్చేది తమ ప్రభుత్వమేనని పగటి కలలుకంటున్నారని విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసీఆర్‌కు అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అన్ని వ్యవస్థలను విధ్వంసం చెసిన తర్వాత బయటకు వచ్చి తానే తెలంగాణను నిర్మించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మీరు చేసిన అవినీతి క్షేత్రాలను కూల్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభత్వం పని చేస్తుందని ఉద్ఘాటించారు. బురదలో, మట్టిలో, ప్రాజెక్టుల్లో కేసీఆర్ అవినీతి చేసినట్లుగా.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని స్పష్టం మిగతా 2లో...

## పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ' బాంబుల శాఖ' అని పెట్టండి: కేటీఆర్



2 లో

## మజ్లిస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లపై కిషన్ రెడ్డి సీరియస్




2 లో

# తెలంగాణ సర్వోన్నతగా అభివృద్ధి చెందాలి

**నిజామాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రం సర్వోన్నతగా అభివృద్ధి చెందాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వ్యాఖ్యానించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గంగా హారతికి వెళ్తూ మార్గం మధ్యలో డిచ్ పల్లిలో దత్తాత్రేయ ఆగారు. స్థానిక ఎంపీపీ నివాసంలో గవర్నర్ దత్తాత్రేయ అల్పాహారం చేశారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ... డిచ్‌పల్లితో 1970 మిగతా 2లో...



# గట్టులో పెరుగుతున్న భూదందాలు

- కాసులు కురిపిస్తున్న ధరణి దరఖాస్తులు
- తహసీల్దార్ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న అక్రమాలు

**గట్టు, నవంబరు 10 (ప్రజాక్షేత్రం):**

గట్టులో రోజురోజుకూ భూ దందాలు పెరిగిపోతున్నాయి. తహసీల్దార్ కార్యాలయం కేంద్రంగా ఈ దందాలు సాగుతుండటం అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గట్టు ఎత్తిపోతలతో పాటు భారత్‌మాల రహదారి రావడంతో ఇక్కడి పొలాలకు భారీగా డిమాండ్ పెరగడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. బీడు భూములుగా వదలేసిన పొలాలకు సైతం ఎకరం రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ధర పలుకుతుండటంతో దళారులు భూ దందాకు తెరలేపారు. దీంతో ప్రభుత్వ భూములతో పాటు పట్టా భూములు, మఠం భూములు, వలస వెళ్లిన వారి భూములు, ఎండోమెంట్ పరిధిలో ఉన్న భూములను గుట్టు చప్పుడు కాకుండా క్రయ విక్రయాలు జరుపుతూ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. నిత్యం కొందరు దళారులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ భూముల లిటికేషన్లు తెలుసుకుంటూ పట్టాదారులకు గాని వారసులకు తెలియకుండా రిజిస్ట్రేషన్లు చేస్తున్న సంఘటనలు గట్టులో వెలుగు చూస్తున్నాయి.

### పైరవీ కారులంతా నిత్యం కార్యాలయంలోనే..

వివిధ గ్రామాలకు చెందిన పైరవీ కారులంతా కార్యాలయం తెరువకముందే వాలిపోతున్నారు. పని కావల్సిన రైతులు నేరుగా అధికారుల దగ్గరకు వెళ్తే పనులు జరగడం లేదు. అదే పైరవీకారులు వెళ్తే చిటికలో పనులు చేసి పెడుతున్నారు. దీంతో ప్రజలు కూడా పైరవీకారులను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో వారు రైతులతో అందినకాడికి దండుకుంటున్నారు.

### కాసులు కురిపిస్తున్న ధరణి..

ధరణిలో నమోదు కోసం వస్తున్న దరఖాస్తులు అధికారులకు, పైరవీకారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. మిస్సింగ్ సర్వే నంబర్లు, పేర్లు తప్పుగా రావడం, భూములు తక్కువ, ఎక్కువగా నమోదు కావడం, ఒకరి భూమి మరొకరి పేరుపై నమోదు కావడం వంటి వాటిని సరి చేసుకోవడానికి ధరణిలో దరఖాస్తు పెట్టుకోవల్సి వస్తోంది. ఇదే అదునుగా భావించి పైరవీకారులు అందిన కాడికి దండుకుంటున్నారు.




### వారసులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్

మండల పరిధిలోని పెంచికల పాడు గ్రామంలో సర్వే నంబర్ 283/1, 282/1ఏ లోని రెండెకరాల 29 గుంటల భూమిని వృద్ధురాలిని మోసగించి రూ.40 లక్షల విలువ చేసే ఆస్తిని వారసులకు తెలియకుండా పైరవీకారులు, అధికారులు కుమ్మక్కై గుట్టు చప్పుడు కాకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న అసలైన వారసులు జరిగిన అన్యాయంపై అధికారుల ముందు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది.

అన్ని పరిశీలించే రిజిస్ట్రేషన్ చేస్తాం..

### తహసీల్దార్ సరితారాణి

రిజిస్ట్రేషన్‌కు సంబంధించి అన్ని సక్రమంగా ఉన్నాయా? లేదా? అన్న విషయాలు పరిశీలించిన అనంతరమే నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తాం. పెంచికలపాడు రైతులకు సంబంధించి కూడా అన్ని పరిశీలించే రిజిస్ట్రేషన్ చేశాం. ఇందులో ఎలాంటి తప్పు లేదు. కార్యాలయంలోకి పైరవీకారులు, దళారులను రానివ్వం. రైతులు నేరుగా వచ్చి తమ పనులు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం నిర్ధారించిన రుసుం చెల్లించి ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి.

## కేసీఆర్ పగటి కలలు కంటున్నారు..

మెదటిపేజీ తరువాయి

చేశారు. ఇంకా కేసీఆర్‌ను భరించే ఓపిక తెలంగాణ సమాజానికి ఉందనుకోవడం భ్రమనే అని ఎద్దేవా చేశారు. కూల్చడానికి కాదు నిర్మించడానికి అని కేసీఆర్ అంటుంటే విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ కూల్చిన వ్యవస్థలకు పునర్జీవం పోయడమే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్ ను పునర్నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు.మూసీని ప్రక్షాళన చేయడం కోసం అక్కడ ఉన్న ప్రజలకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

### కేసీఆర్ ఏమన్నారంటే...

'రౌడీ పంచాయితీలు చేయడం మాకూవచ్చు. తిట్టడం కూడా వచ్చు. ఈరోజు తిట్టడం మొదలు పెడితే.. రేపటి వరకు తిడతా నేను" అని మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలకు సేవ చేసే అధికారాన్ని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారని అన్నారు. కానీ ఈ ప్రభుత్వం ప్రజలను కాపాడాలే తప్ప.. భయపెడతారా అని కేసీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఈ 11 నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారమిచ్చింది కూల్చడానికి కాదని, నిర్మించడానికని అన్నారు. ప్రభుత్వం అంటే.. అందరినీ కాపాడుకోవాలని, పిచ్చిపిచ్చిగా మాట్లాడటం కాదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మించాలని కేసీఆర్ హితవుపలికారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వందశాతం మనమే అధికారంలోకి రాబోతున్నామని అన్నారు. అందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. మనమంతా కష్టపడి పనిచేయాలని సూచించారు. అధికారంలోకి రాగానే వాడిని లోపలేయాలి.. వీడిని లోపలేయాలని చూడబోమని కేసీఆర్ స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టు సీజేఐగా నేడే సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం..!

మెదటిపేజీ తరువాయి

సర్వీస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా పని చేశారు. 1983లలో న్యాయవాదిగా ఢిల్లీ బార్ కౌన్సిల్ లో పేరు రిజిస్టర్ చేసుకున్నారు. తొలుత తీస్ హజారీ కాంప్లెక్సులోని జిల్లా కోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. సుదీర్ఘకాలం ఆదాయం పన్ను విభాగం సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్ గా కొనసాగిన సంజీవ్ ఖన్నా.. 2004లో ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ స్టాండింగ్ కౌన్సిల్ (సివిల్)గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన సంజీవ్ ఖన్నా.. తదుపరి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమోషన్ పొందారు. ఇక సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా వైదొలుగుతున్న డీవై చంద్రచూడ్ శుక్రవారం నలుగురు న్యాయమూర్తుల బెంచ్ కు సారథ్యం వహించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎనిమిదేండ్ల చరిత్రలో రికార్డు స్థాయిలో 38 రాజ్యాంగ ధర్మాసనాలు ఏర్పాటు చేశారు. గత రెండేండ్లుగా 21,358 కేసుల్లో బెయిల్ తోపాటు 1.07 లక్షల కేసులను పరిష్కరించారు. చివరి పనిదినం శుక్రవారం తన కెరీర్ లో చేపట్టిన విషయాలను వెల్లడించారు. జస్టిస్ చంద్రచూడ్ సేవలను సీజేఐగా ఎంపికైన జస్టిస్ రాజీవ్ కన్నా, అటార్నీ జర్నల్, సొలిసిటర్ జర్నల్, సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కపిల్ సిబాల్ ప్రశంసించారు.

## పొంగులేటి శ్రీనివాస రెడ్డికి 'బాంబుల శాఖ' అని పెట్టండి: కేటీఆర్

**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాఖ ఏదో నాకు తెలియదు. కానీ ఆయనకు 'బాంబుల శాఖ' అని పెట్టండి. ఎందుకంటే ఈ బాంబు పేలుతుంది%ౌ% ఆ బాంబు పేలుతుందని అన్నారు. మరి ఏ బాంబు పేలి కాంగ్రెస్‌లో ఎవరు ఎగిరిపోతారో ఆయనకే ఎరుక. మాకు తెలియదు. కానీ ఒకటి మాత్రం పక్కా. వాళ్లని మాత్రం వదిలిపెట్టం. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాల వారోత్సవం మేము నిర్వహిస్తాం" అని కేటీఆర్ అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7కు ఏడాది పూర్తవుతుంది. వారోత్సవాలు, విజయోత్సవాలు చేయాలట. వీళ్లేదో పీకి పందిరేశారట. మేము కూడా చేస్తాం. నవంబర్ 29 నాడు కేసీఆర్ నిరాహార దీక్ష మొదలుపెట్టిన రోజు. అవసరమైతే మేము కూడా పార్టీలో చర్చించి వీళ్ల పరిపాలనా వైఫల్యాల వారోత్సవం చేస్తాం, ప్రకటిస్తాం. ఏ శాఖలో ఏ వర్గాన్ని ఎంత మోసం చేశారో మేము చెబుతాం. పాదయాత్రలు, మిగతా కార్యక్రమాలు తర్వాత ఉంటాయి" అని కేటీఆర్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్‌ను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది.

## సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి ఎమోషనల్..

మెదటిపేజీ తరువాయి

ఇప్పుడు మా జిల్లాలో 12 ఎమ్మెల్యే స్థానాలు, ఒక ఎంపీ స్థానాన్ని దక్కించుకోవడంతో పాటు, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం మాకు దక్కింది. ఇప్పుడు అభివృద్ధి చేసుకుంటే మా కాళ్ళల్లో కట్టెలు బెట్టే కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. పాలమూరు అభివృద్ధిని గురించి ఎవ్వరు ఆటంకాలు కలిగించిన మా ప్రజల చమటల్లో కొట్టుకుపో తారు.. ఇక్కడి యువత మీకు ఎలా గుణపాఠం చెప్పాలో అలా చెబుతారు అని పేర్కొన్నారు. నా మీద కోపం ఉంటే.. నన్ను సాధించండి అంతేకానీ మా జిల్లా జోలికి వస్తే ఊరుకునేది లేదు అని ఆయన హెచ్చరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను కృష్ణమ్మ జలాలతో తడుపుతాం.. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పూర్తిచేసి ఆ ప్రాంతాలను సస్యశ్యా మలం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రసిద్ధిగాంచిన కురుమూర్తి, మన్యంకొండ దేవాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం.. జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్లు వేసి తీరుతాం అన్నారు. అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు మెట్ల మార్గం ద్వారా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఎటువంటి ఆటంకాలు కలుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జహీరాబాద్ హైవేపై భారీ అగ్నిప్రమాదం..

మెదటిపేజీ తరువాయి

మంటలు చెలరేగడంతో ఎనిమిది కార్లు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పుతున్నారు. ముంబై నుంచి హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో ముంబై-హైదరబాద్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేసే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

## అది తిమ్మిని బమ్మిని చేసి అధికారంలోకి వచ్చినట్లు కాదు..

మెదటిపేజీ తరువాయి

బోనస్ ఇవ్వడం అంటే.. మభ్య పెట్టి, అబద్ధాలు చెప్పి, తిమ్మిని బమ్మిని చేసి అధికారంలోకి రావడం కాదు రేవంత్ రెడ్డి అని సూచించారు. రైతులు రోడ్డు ఎక్కకుండా ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధర పై 500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కాగా, ధాన్యం కొనుగోలు చేయాలని నల్లగొండ జిల్లాలోని నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారిపై రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. వేములపల్లి వద్ద రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు. దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ రైతులు ఆరోపించారు. మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మ్యానిఫెస్టో విడుదల చేసిన బీజేపీ..

మెదటిపేజీ తరువాయి

శివాజీ మహారాజ్ కేంద్రం, ఇంక్యుబేషన్ సెంటర్లు, వడ్డీ లేని రుణాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి పై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష కూటమి వాగ్దానాలను విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్ని ఎత్తులు వేసినప్పటికీ దేశంలో మత ఆధారిత రిజర్వేషన్లను బీజేపీ అనుమతించదని పునరుద్ఘాటించారు. మహారాష్ట్రలో సుస్థిరమైన, విశ్వసనీయమైన పరిపాలన ఉండాలంటే మహాయుతి ప్రభుత్వం అధికారంలో కొనసాగాలని వ్యాఖ్యానించారు. అన్ని కులాలు, వర్గాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చామని ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. రాష్ట్రాన్ని వికసిత్ మహారాష్ట్రగా మార్చేందుకు రోడ్ మ్యాప్‌ను రూపొందించామన్నారు.

## తెలంగాణ సర్వోన్నతగా అభివృద్ధి చెందాలి

మెదటిపేజీ తరువాయి

నుంచి తనకు సంబంధాలు ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. పాత ఆత్మీయులను కలవడం సంతోషంగా ఉందని అన్నారు. పసుపు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. జిల్లాలో అత్యధికంగా బీడీల తయారీపై ఆధారపడి మహిళలు జీవిస్తారని చెప్పారు. బీడీ కార్మికుల ఆర్థిక , ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కోరారు.

## ప్రజలను ఎలా విభజించాలని కేంద్ర పాలకులు ఆలోచిస్తున్నారు : కేరళ సీఎం

మెదటిపేజీ తరువాయి

విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. మన సమాజంలో మైనారిటీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు మైనారిటీలను రక్షించే వైఖరిని అవలంబిస్తున్నాయని తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం మైనారిటీ వ్యతిరేక ధోరణిని అవలంబిస్తోందన్నారు. ఎప్పటి నుంచో బీజేపీ దీనినే కొనసాగిస్తుందని తెలిపారు. ఇది నాగరిక ప్రపంచానికి తగినది కాదని వివిధ దేశాలు అభిప్రాయపడ్డాయని పేర్కొన్నారు. దేశంలోని ఓ వర్గానికి వ్యతిరేకంగా హోంమంత్రి స్వయంగా మాట్లాడారని అన్నారు. ఒక వర్గంపై మరో వర్గాన్ని రెచ్చగొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రజా విజయోత్సవాలు కాదు.. ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి..

మెదటిపేజీ తరువాయి

మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాలను బండి సంజయ్ సందర్శించారు. వడ్ల కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ పైసలివ్వకుండా తప్పించుకోవడానికి వడ్ల కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తోందని మండిపడ్డారు. బ్రోకర్ల నుంచి కమీషన్లు దండుకునేందుకు రాష్ట్ర రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ధ్వజమెత్తారు. వడ్ల పైసలన్నీ మిత్తీతో సహా కేంద్రమే చెల్లిస్తోందని.. అయినప్పటికీ వడ్లు కొనివ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన నొప్పి ఏందని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు కనీస మద్దతు ధర దక్కలేదని.. బోనస్ రాలేదని బండి సంజయ్ అన్నారు. పైగా తాలు, తరుగు, తేమ పేరుతో నష్టం జరిగిందన్నారు. ఇక మీరు రైతులను ఆదుకున్నదెక్కడ అని ప్రశ్నించారు. ఇదేనా రైతు ప్రభుత్వమంటే%ౌ% ఇదేనా ఇందిరమ్మ పాలన అని మండిపడ్డారు. రైతులను అరిగోసపెట్టి దోచుకోవడమేనా కాంగ్రెస్ పాలనంటే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే బహిరంగ మార్కెట్ అవసరాలకు 40 లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుంచి అప్పు తీసుకుంటే ఆ డబ్బులకు వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తోందని.. అయినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం మాయరోగం అని నిలదీశారు. ఎందుకు సకాలంలో వడ్లు కొనకుండా రైతులను అరిగోస పెడుతోందని ప్రశ్నించారు.సకాలంలో వడ్లు కొంటే బోనస్ ఇయ్యాలి. దానికి 2,500 కోట్లు కావాలి. ఇంతా చేస్తే మిగిలేదేమీ ఉండదు. అలా కాకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లను బ్రోకర్లు కొనేదాకా ఎదురు చూస్తే కోట్లకు కోట్లు కమీషన్లు దండుకోవచ్చు బోనస్ భారం నుంచి తగ్గించుకోవచ్చు ఇదీ కాంగ్రెస్ కుట్ర అని బయటపెట్టారు. బోనస్ ఇవ్వకుండా తప్పించుకోవడానికి, కమీషన్లు దండుకోవడానికి రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు వడ్లన్నీ కొనాల్సిందేనని.. బోనస్ చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు.

## మజ్లిస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లపై కిషన్ రెడ్డి సీరియస్

**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

మజ్లిస్ ఏరియాలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లోని డీ-క్లాస్‌లో కమ్యూనిటీ హాల్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో అనేక ఏండ్లుగా మజ్లిస్ నేతలు శాసనసభ్యులుగా, కార్పొరేటర్లుగా నేతృత్వం వహిస్తున్నారని, అయినా సామాన్యులకు ఎలాంటి పథకాలు అందడం లేదని విమర్శలు చేశారు.


మజ్లిస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు పక్ష పాతంతో వ్యవహరిస్తూ ఇక్కడి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఫైరయ్యారు. పార్లమెంట్ సభ్యుడిగా బాధ్యతగా నాంప ల్లి నియోజకవర్గ ప్రజలకు మేలు చేసేలా అనేక పనులు చేస్తున్న ట్లు ఆయన చెప్పారు. నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో జీహెచ్ ఎంసీ, వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్ల సాయంతో సుమారు రూ.78 లక్షలతో కమ్యూనిటీ హాళ్లు, ఓపెన్ జిమ్స్, బోర్ వెల్స్ వంటి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. బస్తీ నాయకులు, ప్రజలు మజ్లిస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును గమనించాలని, ఎవరికి మద్దతు ఇవ్వాలనేది ఆలోచన చేయాలని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- రాజేంద్రగనర్ ఆర్‌డీవో వెంకట్‌రెడ్డి

**శంషాబాద్, నవంబరు 10(ప్రజాక్షేత్రం):**

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలని రాజేంద్ర గనర్ ఆర్‌డీవో వెంకట్‌రెడ్డి సూచించారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని సమగ్ర సర్వే బూత్‌లను తహసీల్దార్ రవీందర్ దత్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలుఅ అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరిస్తేనే అసలైన అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. సిబ్బంది ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందువెళ్లాలని సూచించారు. ఎన్యుమరేటర్లకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సర్వేపై ప్రజలకు సందేహాలు ఉంటే తక్షణమే నివృత్తి చేసుకోవాలని సూచించారు. సర్వే నిర్వహించే ప్రాంతాల్లో ముందుగా వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### వివరాల సేకరణలో తప్పులు ఉండొద్దు

మహేశ్వరం: సమగ్ర సర్వే వివరాల సేకరణలో ఎలాంటి తప్పులు లేకుండా అన్ని వివరాలతో కూడిన సమాచారాన్ని సేకరించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఎన్యూమరేటర్లకు సూచించారు. మహేశ్వరం మండలంలోని సిరిగిరిపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమగ్ర సర్వే వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాల న్నా రు. ప్రతి ఇంటికి వెళ్లి సంబందిత కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఆయన వెంట మండల తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో శైలజ, సీడీపీవో శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఎం పార్టీ ప్రజా పోరుయాత్ర ప్రారంభం

- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామకృష్ణ డిమాండ్

ఓర్వకల్ 10 నవంబర్ ( ప్రజాక్షేత్రం )




ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 8 నుండి 14 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజాపోరు యాత్ర నన్నూరు గ్రామంలో ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నన్నూరు శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామకృష్ణ మండల కార్యదర్శి బి నాగన్న సిఐటియు మండల కార్యదర్శి షాజహాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడుతూ అధిక ధరలు విద్యుత్ చార్జీల పెరుగుదల సూపర్ సెక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో ఒకటి రెండు మినహాయిస్తే మిగతా ఏ పథకాలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా విద్యార్థులకు అమ్మ ఒడి పేర్లు మాత్రమే మార్చారు తప్ప అమలు ఎక్కడ అని ప్రశ్నించారు రైతులకు 20 వేల రూపాయలు పెట్టుబడి సహాయం కుటుంబంలో ఒక విద్యార్థికి 15000 చొప్పున ఎంత మంది ఉంటే అంతమందికి ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500 వందల రూపాయలు ఇస్తానని చెప్పిన కూటమి ప్రభుత్వం దాని మూసే లేదని అన్నారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైందో చెప్పాలని ప్రశ్నించారు మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని మానుకోవాలని అన్నారు ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ నూటికి 60 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి వారి కోసం వలసలు నివారించేందుకు ఉన్న ఊర్లోనే పనులు కల్పించాలని 2006లో వామపక్షాల ప్రజా సంఘాలు మేధావుల పోరాటంతో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారని చట్టం ప్రారంభ దినాల్లో 70 వేల కోట్ల కేటాయిస్తే ఇప్పటికీ అదే 70 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని ఈ 18 సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువులు మిగతా అన్ని ధరలు మూడు రెట్లు నాలుగు రెట్లు పెరిగాయని కానీ బడ్జెట్ మాత్రం యధావిధిగా ఉందని దీనిబట్టి అర్థం చేసుకోవచ్చు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 14వ తారీకు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామస్వామి మాలిక్ భాష పార్టీ సభ్యులు మాసుం భాష దస్తగిరి బుజ్జన్న సిద్దయ్య వెంకటేశ్వర్లు జగన్నాథం స్వాములు ఆంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలల ప్రతిభకు పట్టం కట్టండి
## బాల కళాకారులకు ఘనంగాసత్కారము



సీతమ్మధార,హెచ్ బి కాలనీ నవంబర్ 10(ప్రజాక్షేత్రం):

బాలల ప్రతిభను పరిశీలించి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ. పి ఈ పి డి సి ఎల్. ఆపరేషన్స్ మాజీ డైరెక్టర్ బి. రమేష్ ప్రసాద్ పేర్కొన్నారు.. విశాఖ నుంచి జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవాలకు హాజరవుతున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాల కళాకారులకు ఆదివారం ఉదయం ఇక్కడ ఏ పి ఎస్ ఈ బి..కమ్యూనిటీ హాల్ లో పలువురు అతిథులు చేతులు మీదుగా ఘనంగా సత్కరించారు.ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం కోసం పాటు పడే స్వచ్ఛంద సంస్థ లు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నవంబర్ మాసంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభావంతులైన బాలలను ఎంపిక చేసి ప్రత్యేక ప్రతిభా పురస్కారాలతో సత్కరి%శీ%చ్చాల్సి ఉందన్నారు . విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి,సింహాచలం ట్రస్ట్ బోర్డు మాజీ ధర్మ కర్త గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రధాని,రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న చిన్నారులకు సైతం విశాఖలో తగిన గుర్తింపు లేదన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలతో పాటు ప్రభుత్వం కూడా ప్రతి ఏడాది జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలలను గుర్తించి బాలల దినోత్సవం పురస్కరించుకొని వారిని ప్రోత్సహించినట్లయితే బాలలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బ్రహ్మకుమారి రామేశ్వరి మాట్లాడుతూ సృజనాత్మక నృత్య విభాగంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాలలు చూపిస్తున్న ప్రతిభ ప్రశంసనీయ మైనద న్నారు. మౌంట్ అబూలోని సాంస్కృతిక విభాగం ప్రతి ఏడాది కూడా ఇటు వంటి ప్రతి భావంతులైన బాలలను ఆహ్వానించి ప్రత్యేక సాంస్కృతిక కార్య క్రమాలను ఏర్పాటు చేస్తున్నదని గుర్తు చేశారు. అనంతరం అతిథులు చేతులు మీదుగా నేషనల్ కల్చరల్ ఫెస్టివల్ కు హాజరువుతున్న హర్షిత టీనా, పూజిత చందన, జోషిత, డింపుల్,స్నేహితలను సత్కరించారు. కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్ట్ నాగరాజ్ పట్నాయక్, ఏ పి ఎస్ ఈ బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మన్, సింగర్ కే. రామారావు తదితరులు పాల్గున్నారు.

## అయ్యప్ప స్వాముల దీక్ష కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రజాక్షేత్రం : నవంబర్ 10

అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా స్వాములకు తిరుమలకుంట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వాములకు, హనుమాన్ స్వాములకు, భవాని మాల దీక్ష భక్తులకు పోతురాజు గుడి ప్రాంగణంలో భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి స్వాములకు స్వయంగా వడ్డించారు.

## సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి ప్రజాక్షేత్రం : నవంబర్ 10

సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరమని ఎమ్మెల్యే ఆదినారాయణ అన్నారు. ఆదివారం జానకిపురం, రాజాపురం, అబ్బుగూడెం గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడే పేదలకు ఆర్థిక సాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ శిక్షణా తరగతుల సహాయార్థం విరాళాల సేకరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 10

అశ్వారావుపేటలో ఈ నెల 11, 12 తేదీలలో నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా స్థాయి తరగతుల విజయాన్ని కోరుతూ శనివారం అశ్వారావుపేటలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల్లో సుమారు 200 మంది పాల్గొంటారని, పలు రంగాల్లో నిపుణులైన మేధావులతో వివిధ అంశాలపై తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

## డిసెంబర్ 8 నుండి దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్..

విశాఖపట్నం, నవంబర్ 10(ప్రజాక్షేత్రం):




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ తొలిసారిగా డిసెంబర్ 8 నుండి 11వ తేదీ వరకు హిందుస్థాన్ జింక్ క్రికెట్ మైదానంలో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పది జిల్లాల నుండి పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. దివ్యాంగుల క్రికెట్ సెంట్రల్ బోర్డుకు అనుబంధంగా ఉన్న ఏపీ స్టేట్ దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ పోటీలకు గాను ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ ఉరుకూటి చైతన్య లక్ష రూపాయలు మరియు 70వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చట్టి గోపి పాతికవేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ పోటీలను ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నట్లు ఊరుకూటి చైతన్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా జరుగుతున్న దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు గాజువాక సమీపంలోని జింక్ మైదానం జరుగు దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్,కార్యదర్శి జి.శ్రీనివాస్ బ్రాడ్కాష్ అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, వందే భారత్ బ్లడ్ బ్యాంకు అధినేత వినోద్ బాలు టోర్నమెంట్ నిర్వాహకులు మణికంఠ, హేమ సుందర్, బలరామకృష్ణ,షేక్ హుస్సేన్, సూరిబాబు, నందన్ సాయి, బి బాలకృష్ణ,ప్రవీణ్, కోదండం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అమ్మవారి పందిరి రాట మూహూర్తం



బురుజుపేట, నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):

ఉత్తరాంధ్ర జిల్లా భక్తుల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్యదైవం మరియు భక్తులకు సౌభాగ్య ప్రదాయిని అయిన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో జరుగు మార్గశిరమాసోత్సవముల సందర్భముగా ప్రతి సంవత్సరము కార్తీక శుద్ధ ఏకాదశిరోజున పందిరి రాట వేసి మార్గశిరమాసోత్సవములకు శ్రీకారం చుట్టుట ఆనవాయితీగా వస్తున్నది. ఈ సాంప్రదాయం ప్రకారం తేది:12-11-2024న ఉదయం 9.40 ని..లకు నాదస్వర వాయిద్యాలు మరియు వేదమంత్రాల మధ్య ఈ సంవత్సరము తేది.02-12-2024 నుండి తేది. 30-12-2024 వరకు నిర్వహించబోవు మార్గశిర మాసోత్సవముల సందర్భంగా పందిరి రాట ఉత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడమైనది. ఈ కార్యక్రమంనకు విశాఖపట్నం దక్షిణ నియోజవర్గ గౌ..శాసన సభ్యులు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ ని దేవాలయ కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి కె. శోభారాణి వారు ఆహ్వానించుట జరిగినది.ఇట్లు కార్యనిర్వాహనాధికారి.

## అనకాపల్లి రైల్వే స్టేషన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాం ...

- కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అనకాపల్లి రైల్వే స్టేషన్న్ని మోడల్ స్టేషన్గా తీర్చిదిద్దుతాం ...
- లక్ష్మీదేవి పేట రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం ...
- రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, రైల్వే స్టేషన్ అభివృద్ధికే ప్రాధాన్యం ...

అనకాపల్లి, నవంబర్ 10(ప్రజాక్షేత్రం):



అనకాపల్లి రైల్వే స్టేషన్ పరిశీలించి,స్టేషన్ అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తిచేయాలనీ అధికారులను ఆదేశించిన-పార్లమెంటు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %&% ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు లిపీలా గోవింద సత్యనారాయణ ..........ఈ రోజు అనకాపల్లి రైల్వే స్టేషన్ ని పార్లమెంటు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు లిపీలా గోవింద సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వారు పరిశీలించి, త్వరతగాతిన పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సందర్భంగా రైల్వే ప్రయాణికులతో, రైల్వే కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు.వారితో పాటు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర , బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు ,మాజీ %MLC% బుద్ధ నాగ జగదీష్ , పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ తదితరులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 10

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన సంఘటన దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మృతుడు ఏపీలోని జిలుగుమిల్లి మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వర రావు(30)గా గుర్తించారు. వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో కాంట్రాక్టు పద్ధతిలో ఈఎఫ్బీ విభాగంలో ఫైబర్ తరలించే ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

## చేతబడి బాణామతి మంత్రాలు మూఢనమ్మకం

- తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి,

మెదక్ జిల్లా నవంబర్10 ప్రజాక్షేత్రం



చేతబడి బాణామతి మంత్రాలు మూఢనమ్మకమేనని డీఎస్పీ వెంకటరెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తూప్రాన్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం, సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేతబడి బాణామతి మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో బాణామతి చేతబడి పేరుతో ఎవరినైనా ఎవరు మోసం చేసిన చట్టపరమైన చర్యలు చేపడతామని. సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని. డ్రగ్స్ మద్యానికి దూరంగా ఉండి రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని. పిల్లల్ని ఉన్నత చదువులు చదివిపించాలన్నారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను ఇంద్రజాల ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రంగాకృష్ణ, ఏఎస్ఐ లక్ష్మి,పోలీస్ కళాబృందం ఇంచార్జి సురేందర్, ఇసాక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు మరణించడంతో కుటుంబాన్ని పరామర్శించి 15000/ ఆర్థిక సహాయం చేసిన అనంత్ రెడ్డి

కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 10



మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చాకలి లింగమయ్య ఎద్దు శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు మరణించడంతో ఆదివారం ఉదయం వాళ్ల కుటుంబాన్ని పరామర్శించి15000/- రూపాయలు గుంతపల్లి గ్రామానికి చెందిన బి. ఆర్. ఎస్ యూవ నాయకులు పడమటి అనంత్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. బాధలో ఉన్న బాధితులు పడమటి అనంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కస్తూరిబా బాలికల విద్యాలయంలో మూఢనమ్మకాల నిర్మూలన అవగాహనా సధస్సు

- ఇనుప సువ్వను నాలుకకు గుచ్చుకున్న నరేష్,
- మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూల,
- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,





**నర్సాపూర్ నియోజవర్గం శివ్వంపేట. నవంబర్, 10. (ప్రజాక్షేత్రం)**

మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో శివంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శివంపేట మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు.

ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ స్వామి, భానుచందర్, ఉపాధ్యాయులను స్వరూప, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు, సునీత రెడ్డి కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరు

- 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లయిన పంపిణీ చేశారా.
- కొల్చారం మండలంలో దళితులే లేరా...
- ఒక్కరికైనా దళిత బంధు ఇచ్చారా.
- కొల్చారం మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారా.
- ఆస్తులు కాపాడుకోవడం కోసం పార్టీ మారిన వ్యక్తులే కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌ను విమర్శించడం ఏమిటి.
- విలేకరుల సమావేశంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ వంబర్ 9 (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా నర్సాపురం నియోజవర్గం లో కొల్చారం మండల కేంద్రంలో రైతు గర్జన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు , స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు సి ఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. నిధులు నీళ్లు నియమాకాల కోసం మొదలైన తెలంగాణ ఉద్యమాన్ని తన స్వప్రయోజనాల కోసం అమాయకమైన తెలంగాణ ప్రజలను ఉద్యమం లో ఉసిగొల్పి వారి బలిదానాలపై పునాదులు వేసుకొని 9 ఏళ్ళు రాజ్యమేలిన మీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని ఆరోపించారు. ఏనాడు నిధుల, నిరుద్యోగుల తెలంగాణ పునర్నిర్మాణం కోసం గాని ఆలోచించకుండా తన కుటుంబ భోగభాగ్యాల కోసం పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర మీ బీఆర్ఎస్ చరిత్ర మీరా మా ప్రభుత్వం పై బురద చల్లేది. తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే ఈరోజు ఇప్పటివరకు అనుభవించిన మీ పదవులు గాని హోదాలు గాని ఆస్తులు గాని ఎక్కడివని నేను ప్రశ్నిస్తున్నా. ఖబర్దార్ హరీష్ రావు జిల్లా ఇంచార్జి మంత్రి గా ఉండి నర్సాపూర్ నియోజకవర్గానికి ఒరగా బెట్టిందేమి లేదని విమర్శించారు. నీ ముసలి కన్నీరుకి ఏ రైతు గాని ఏ నిరుద్యోగు గాని ఏ తెలంగాణ మేధావులు కానీ తెలంగాణ అభిమానులు కానీ ఎప్పుడూ కూడా నమ్మరని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మీ కేసీఆర్ నాయకత్వాన్ని నమ్ముకుని మిమ్మల్ని గెలిపించిన తొమ్మిదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు మీరు ఏం చేసావని మేము అడుగుతున్నాం. ఇదే కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చిన్న ఘనపుర్ ఆయకట్టు కు 100 కోట్లు వెచ్చించి తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గా మాతకు వంద కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన అ వంద కోట్ల రూపాయలు ఏమైయ్యాయని అడుగుతూన్నాం. అట్టి నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పవలసిందిగా కోరుతున్నాం. మీరు కొల్చారం వచ్చి ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు ఎన్నో కట్టు కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో మాయమాటలు చెప్పి మీ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకో ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ మంత్రి హోదాలో కొల్చారం మండలంలో తెలంగాణ ఉద్యమం సమయంలో ఎక్కడికక్కడ పోలీసులను అడ్డు పెట్టి ఉద్యమ నాయకులను ఉద్యమం చేసే ప్రజలను ఉద్యోగులను అరెస్టు చేసి నిర్బంధం పెట్టి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సంగతి మీకు గుర్తు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సునీత లక్ష్మారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి. స్థానికంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమ నాయకులను తాలూకా నాయకులను అందరినీ పక్కనపెట్టి మీ ప్రజల కోసమే అంటూ అభివృద్ధి కోసం మాయ మాటలు చెప్పి పార్టీ మారి టిఆర్ఎస్ పార్టీలో చేరి ఈరోజు ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యే అయి ముందుగా ఉన్న ఉద్యమ నాయకులను విస్మరించడం ఎంత వరకు సబబని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మలిదశ ఉద్యమంలో కొల్చారం మండలంలో ఎంతో మంది మేధావులు నాయకులు ఉద్యోగస్తులు ఉద్యమంలో పాల్గొన్నారు. ఉద్యమంలో పాల్గొన్న నాయకులు ఇప్పుడు ఎంతమంది బిఆర్ఎస్ లో ఉన్నారు అని ప్రశ్నించారు. మీ 10 ఏళ్ల అధికారంలో ఉండి కొల్చారం మండలానికి ఒరగబెట్టిందేం లేదు ఒక డబుల్ బెడ్ రూమ్ ఇచ్చింది లేదు ఒక దళితునికి దళిత బంధ్ ఇచ్చింది లేదు. లేనిపోని ఆరోపణ చేసి ఉన్నది లేనట్లు నేను ఉన్నట్టుంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని. గౌరవ ముఖ్యమంత్రి గారు గడిచిన 8 నెలల కాలంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరచి దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో గ్యారెంటీ లపై ప్రజలకు అబద్దాలు చెప్పడం మీకు న్యాయం కాదని తెలియజేస్తూ. గత తొమ్మిదేళ్ల అధికారంలో కాలంలోవుంది మీరు రెండుసార్లు రుణమాఫీని గద్దినెక్కారు డబుల్ బెడ్ రూమ్ అని గదే నెక్కారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నైనా కొల్చారం మండలం లోనైనా ఎక్కడైనా డబుల్ డబుల్ బెడ్ రూమ్. ఇచ్చినట్టు మరొక రైతుకు 100% రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తారా మీరు.. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గారికి ఒకటే సూచన చేయదలుచుకున్నాము గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మంత్రి హోదాలో పనిచేసి ఈరోజు నిజమైన తెలంగాణ ఉద్యమ నాయకులను బొంద పెట్టి వాళ్ళ సమాధులపై కుర్చీ వేసుకొని కూర్చుని ఈరోజు కొల్చారం మండల కేంద్రంలో మీ మాయ మాటలు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారు .దీన్ని నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఎందుకంటే మీ రాజకీయ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ అలాంటి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సరికాదు అన్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో అని ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో ముందు పోతూ గడిచిన తొమ్మిది నెల కాలంలో కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను 100 శాతం అమలు చేసే దిశగా అమలుపరుస్తూ ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తూ ఇచ్చిన ఆరు హామీలను సంపూర్ణంగా అమలు చేసే సత్త తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే ఉంది అన్నారు. మీ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు చేయలేకపోతున్నామని మీ గుర్తు రాలేదా. ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కి ఏ ఒక్క హామీ కూడా పూస్తే నెరవేర్చ కుండా తొమ్మిదిళ్లు అధికార దాహంలో వేలకోట్ల అప్పులు తెలంగాణపై రుద్ది మీ కుటుంబ ఆస్తులు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులు పెంచుకొని మీ కుటుంబ ఆస్తులను కాపాడుకోవడానికి కొంతమంది పార్టీ మారి పార్టీలో గెలిచి ఈరోజు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకొని అభి వృద్ధికి సహకరించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రిపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా వదలమని తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ కొల్చారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్. కొల్చా రం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం డాక్టర్ బాలరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్ అట్లూరి అనిల్ కుమార్ వరిగంత మాజీ సర్పంచ్ శ్రీకాంత్ .స్వామి అప్పాజీపల్లి జీ గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరిగే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## క్రీడ మైదానం అనుకుంటే ప్రమాదమే..!



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 10**


జగ్గారం గ్రామ సమీపంలో ఉన్న చెరువు మైదానాన్ని తలపిస్తుంది. గ్రామానికి సమీపంగా ఉన్న ఈ చెరువు వ్యవసాయానికి ప్రధాన సాగు నీటి వనరుగా రైతులకు ఉపయోగపడుతుంది. అయితే చెరువులో అత్యధిక శాతం గడ్డి, గుర్రపు డెక్క పెరగడంతో పక్కనే ఉన్న మైదానానికి చెరువుకు తేడా లేకుండా పోయింది. ఈ క్రమంలో పొరపాటున అటుగా వెళ్లితే ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదని స్థానికులు అన్నారు. నీటిపై తెలుతున్న గడ్డి తొలగించాలని కోరుతున్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే వల్ల నష్టం జరగదు ఎమ్మెల్యే జారే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి ప్రజాక్షేత్రం: నవంబర్ 10**

సమగ్ర కుటుంబ సర్వే వల్ల ఎవరికి ఎటువంటి నష్టం జరగదని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అన్నపురెడ్డిపల్లిలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. సర్వేలో ప్రభుత్వం పొందుపరిచిన అంశాలను జాగ్రత్తగా పూర్తి చేయాలని ఓపికగా ప్రజల నుంచి సమాచారం సేకరించి ఎవరికీ ఇబ్బంది లేకుండా సర్వే కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. అటు ప్రజలు సర్వేకు సహకరించాలని పేర్కొన్నారు.



## ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారే




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి ప్రజాక్షేత్రం: నవంబర్ 10**

జీవనరేఖ తల్లీ పిల్లల హాస్పిటల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం భవనంలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఉచితంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు హాజరై క్యాంపును ప్రారంభించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న జీవనరేఖ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

వివాహానికి ముఖ్య అతిథిలుగా కాంగ్రెస్ నాయకులు

## మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.




**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 10.( ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా చిలిపిచేడు మండల్ ఫైజాబాద్ గ్రామ నివాసి అయిన టేకుల బుచ్చిరెడ్డి కుమారుడు అయిన సందీప్‌రెడ్డి వివాహం కొలన్ అనాథ రెడ్డి గార్డెన్ మదరం విలేజ్‌మండలం జినారం సంగారెడ్డి జిల్లాలో వివాహానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి మరియు ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు మధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గాండ్ల తెలికుల ఉద్యోగ పెన్షనర్ల సంఘం సమావేశం..

- ముఖ్యఅతిథిగారాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణ ఆత్మీయ అతిథిగా డాక్టర్ పెబ్బిలి రవికుమార్



**విశాఖపట్నం, నవంబర్ 10(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో మెరుగైన వసతులను, అవకాశాలను పొందడమే లక్ష్యంగా ఏజిటియుపిఎస్ఎస్ పనిచేస్తుంది అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ అన్నారు అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల సంక్షేమ సంఘమైన ఏ జి టి యు పి ఎస్ ఎస్ యొక్క ఉత్తరాంధ్ర జిల్లాలకి సంబంధించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలిసి ఆత్మీయ సమావేశంని విశాఖపట్నంలోని ఎన్జీవో హోం నందు ఘనంగా జరిగింది.. ది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం యొక్క అధ్యక్షుడైన వాకాటి హరికృష్ణ ,రాష్ట్ర నాయకులు గిరిశ్రీనివాస్, మరియు శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం తదితర జిల్లాల నుంచి సభ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర గాండ్ల తెలికుల కుల చరిత్రలో కని విని ఎరుగని రీతిలో ఒక నూతన అధ్యాయంగా విశాఖపట్నం జిల్లాకు చెందిన ఒక మహిళ ఉద్యోగిని,ఉపాధ్యాయురాలు అయిన శ జామి పద్మావతి గని సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఇది గతంలో ఎప్పుడు జరగని ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్టు అద్భుతమైన ఘటన నేడు విశాఖపట్నంలో జరిగింది. మహిళలకి ,మహిళా ఉద్యోగినులకు అన్నింటా అవకాశాలు అందివ్వాలని, అన్నిరంగాలలో మహిళలకు ప్రాధాన్యతను పెంచాలని ఎజిటియుపిఎస్ఎస్ తీసుకున్న నిర్ణయానికి ఈ కార్యక్రమం వేదికగా అయినది. గాండ్ల తెలికుల ప్రజలకు మెరుగైన వసతులు అవకాశాలను కల్పించడానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు మేధావులు అందరూ కలిసికట్టుగా రావాలని ఉత్తరాంధ్ర జిల్లా ఉద్యమాల గడ్డగా పేరుంది అని గాండ్ల తెలికుల సమాజానికి సంఘం పెద్ద ఎత్తున బాధ్యతలు తీసుకొని తిరుపతిలోనూ,విశాఖపట్నంలోనూ, శ్రీశైలం వంటి రకరకాల పట్టణాలలో విశిష్ట సేవ చేయడానికి సంఘం ముందువరుసలో ఉంటుందని ఏజీటీయూపిఎస్ఎస్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ గల్ అన్నారు. కులమన్న తర్వాత అందరూ ఒకటేనని అందరూ కలిసికట్టుగా పనిచేసి సమాజంలో అన్ని కులాల కన్నా మెరుగైన కులం గా ఉత్తమ లక్షణాలు కలిగి ఉన్నత స్థితిలోకి తీసుకురావడానికి ప్రజలందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఈ యొక్క సమావేశానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన పెబ్బిలి రవికుమార్ అన్నారు, సంఘం యొక్క బలోపేతానికి, కులానికి నిరంతరం సేవ చేయడానికి తాను ఎప్పుడూ ముందు వరసలో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.విశాఖపట్నం జిల్లా కార్యవర్గ అధ్యక్షుడు గా గండేపల్లి రాము,గౌరవ అధ్యక్షుడుగా బొబ్బిలి ధర్మారావు, కార్యదర్శి గా జామి ఉమామహేష్,కోశాధికారిగా పద్మావతి, ఉపాధ్యక్షుడుగా వై.వి. శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కుసుమాల రామరావు, బుచ్చిరాజు తదితరులుని ఎన్నుకోవడమైనది. అనకాపల్లి జిల్లా కార్యవర్గ అధ్యక్షుడు గా ఇంజేరపు రాము, కార్యదర్శి గా చిత్రడ ఈశ్వరరావు, కోశాదికారిగా దేవుళ్ల మాస్టారు తదితరులని ఎన్నుకోవడం జరిగినది. విజయనగరం జిల్లా కార్యవర్గ అధ్యక్షుడు గా ఆలమంద రామారావుగారు, ప్రధాన కార్యదర్శి గా చిప్పాడ రామకృష్ణ గారు, కోశాధికారిగా పైడిరాజు గారు తదతరులను ఎన్నుకోవడమైనది.అనేకమంది వక్తలు ఈ సమావేశం లో గాండ్లతెలికుల సర్వ శ్రేయోభివృద్ధికి పాటుపడాలని కులం యొక్క అభివృద్ధికై అందరూ కలిసి నడవాలని తమ తమ ప్రసంగాలలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జామి పద్మావతి, గండేపల్లి రాము, ఉమామహేష్ ,చిత్రాడ సత్యనారాయణ, సిహెచ్ ఈశ్వరరావు, సిహెచ్ రామనాగేశ్వరరావు ,ఏ సింహాచలం, కుసుమూరు రామారావు, పేరూరు వెంకట సూరి బాబు, జే. రామమూర్తి ,పైడి రాజు, చిప్పాడ గౌరీ ,ఆలమంద రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సింగాపురం మరకత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్



**శంకర్ పల్లి నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి పదవ వార్డు సింగాపురంలో నూతనంగా నిర్మించిన మరకత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జ్యోతి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు జ్యోతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆశీస్సులు పట్టణ వార్డు ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సింగాపురం మరకత ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్



**శంకర్ పల్లి నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మున్సిపల్ పరిధి లోని సింగాపురం పదవ వార్డులో గల మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో రెండో వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణ, వార్డు ప్రజలు స్వామివారి దీవెనలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కౌన్సిలర్ కోరుకున్నారు. స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విట్టలయ్య, మాజీ సర్పంచ్లు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

- ఆలయాలపై దాడి చేస్తే వదలం
- జూకల్ గ్రామాన్ని సందర్శించిన సీపీ అవినాష్ మహంతి



**శంషాబాద్, నవంబరు 10(ప్రజాక్షేత్రం):**

సీసీ కెమెరాలతో 90 శాతం నేరాలను తగ్గించవచ్చని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని జూకల్‌లో చౌడమ్మ ఆలయంపై దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్న సీఐ ఆదివారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. ప్రతీ గ్రామంలో ఆలయాలు, మసీదులు ఉంటాయని, అన్నిటికీ పోలీసులు రక్షణ కల్పించలేరన్నారు. వాటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దాడులు జరగకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ దాడులు జరిగితే ప్రజలు సంయమనం పాటించాలని సూచించారు. దేవాలయలపై వరుసగా జరుగుతున్న దాడులపై పోలీసశాఖ సీరియస్‌గా ఉందని చెప్పారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని స్పష్టం చేశారు. అంతకు ముందు శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సీపీ సందర్శించారు. కేసు వివరాలను కిందిస్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ నరేందర్‌రెడ్డి ఉన్నారు.

## హైదరాబాద్‌లో భారీ పేలుడు...

- ఉలిక్కిపడిన ప్రజలు



**హైదరాబాద్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం భారీ పేలుడు అలజడి సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు వన్‌లో ఈ పేలుడు సంభవించింది. తెలంగాణ స్పైసీ కిచెన్ రెస్టారెంట్‌లో ఈ ప్రమాదం జరిగింది. పేలుడు ధాటికి సమీప బస్తీలోని రాళ్లు ఎగిరిపడ్డాయి. దీంతో బస్తీలోని ఇళ్లలో వంటసామాగ్రి చెల్లా చెదురయ్యాయి. ఈ ఘటనలో ఓ బాలికకు గాయాలైనట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ పేలినట్లు పోలీసులు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఉదయాన్నే ప్రమాదం చోటుచేసుకోవడంతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొంది. ఒక్కసారిగా పొగలు అలుము కున్నా యి. దీంతో స్థానికులు ఏం జరుగుతోందో అర్థంకాక బిక్కుబిక్కు మంటూ ఆందోళన చెందారు. మరికొంతమంది భయంతో పరుగులు తీశారు. వెంట నే స్థానికులు హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించగా.. హుటా హుటినా సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ పేలుడు ధాటికి రెస్టారెంట్‌లోని అన్ని వస్తువులు చెల్లాచెదురుగా పడిపోయా యి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు నిర్ధారించారు.

## ఓర్వకల్‌లో డ్రోన్ హబ్‌కు ఏర్పాటుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- జిల్లా కలెక్టర్‌తో చర్చించిన ఆంధ్ర ప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ కె. దినేష్ కుమార్



**కర్నూలు, నవంబర్ 10 ప్రజాక్షేత్రం**

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం సాయంత్రం ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఓర్వకల్లు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ హబ్ కు ఎంపిక చేయనున్న భూములపై చర్చించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఓర్వకల్లు ప్రాంతంలో 300 ఎకరాల్లో డ్రోన్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోందన్నారు.. ఇందుకు అవసరమైన భూముల ఎంపికపై డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ తో చర్చించామన్నారు ఓర్వకల్లు మండలం పాలకొలను, కొమరోలు వద్ద డ్రోన్ హబ్ ఏర్పాటుకు అనువైన స్థలాలుగా సూచించామని కలెక్టర్ తెలిపారు..ఓర్వకల్లును డ్రోన్ హబ్‌గా ఏర్పాటును ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందన్నారు.డ్రోన్ హబ్ ఏర్పాటు వల్ల జిల్లాలో ఎంతో మందికి ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు.. హబ్ ఏర్పాటుకు కావాల్సిన భూసేకరణ కు తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ అంశంపై రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ వివరించారు

## రోడ్ల పై పేరుకు పోయిన మట్టి తొలగింపు




**భీంగల్ నవంబర్ :10(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారిపై పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత,కన్నె సురేందర్, కమీషనర్ వై. రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మండలంలోని ప్రసిద్ధి చెందిన లింబాద్రి గుట్ట జాతరను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.జాతరకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు. ప్రధాన రోడ్లపై పేరుకు పోయిన దుమ్ముతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రోడ్లను శుభ్రం చేస్తున్నారు.ప్రత్యేక యంత్రం ద్వారా దుమ్మును తొలగిస్తున్నారు.ఈ కార్యక్రమం గత మూడు రోజులుగా సాగుతుంది. మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉంది.రోడ్లు శుభ్రం కావడంతో ఇంతకాలం దుమ్ముతో సహవాసం చేసిన వ్యాపారులు,ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె. నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సున్నపు ఓంకార్,డ్రైవర్ మధు,దేవిలాల్,విజయ్ కుమార్,వికాస్,జవాన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం





**మాక్లూర్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం)**

నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జి కింద గుర్తుతెలియని శవం లభ్యమైన ఘటన ఆదివారం మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం.. దాస్ నగర్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి (30) సుమారుగా 20 నుంచి 25 రోజుల క్రితం చనిపోయాడని గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని బయటకు తీసి పరిసరాలను పరిశీలించారు. ఎలా చనిపోయాడు ఎవరైన హత్య చేసి పడేశారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతుడి ఒంటిపై బ్లూ బ్లాక్ కలర్ గల చెక్స్ చొక్కా దానిపై పింక్ జర్కిన్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ రాజశేఖర్ తెలిపారు. ఎవరికైన ఆచూకీ తెలిస్తే మాక్లూర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712659846 సమాచారం అందించాలని కోరారు.

## సుప్రసిద్ధ కేంద్రంగా కురుమూర్తిని మారుస్తాం: సీఎం



**ఉమ్మడి మహబూనగర్ పట్టణ కేంద్రం నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కురుమూర్తి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ చరిత్రలోనే తొలిసారిగా కురుమూర్తి దేవస్థానానికి ముఖ్యమంత్రి రావడం గర్వించదగ విషయం అన్నారు. రానున్న రోజుల్లో కురుమూర్తి దేవస్థానాన్ని దేశంలో సుప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తయారవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలి

- తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.



**సూర్యాపేట టౌన్ నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.

ఆదివారం అర్వపల్లి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కొండ ఎల్లమ్మదేవత పండగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. పల్లెల్లో ఉన్న ప్రజలు ఆనవాయితీగా ప్రతి ఏడాది గ్రామ దేవతలను పూజిస్తూ పండగలు చేసుకోవడం తెలంగాణలో ఎక్కువగా సంస్కృతి ,సంప్రదాయం ఉట్టిపడేలా ఉంటాయని చెప్పారు. తెలంగాణ ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలని దేవతను కోరుకున్నట్లు చెప్పారు. ప్రజలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆధ్యాత్మిక చింతనను కూడా అలవర్చుకొని దైవ మార్గంలో పయనించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధ్యాత్మికత మూలంగా సమాజంలో శాంతి నెలకొల్పడానికి అవకాశం ఉంటుందన్నారు. కొండా ఎల్లమ్మదేవత పండగకు హాజరైన పలువురికి నిర్వాహకులు మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మందాది గోవర్ధన్ గౌడ్, జిల్లా కోశాధికారి పాల సైదులు, కీర్తి ఎలమంచయ్య, దేశగాని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.